కలెక్టర్ వారి కార్యాలయము

ప్రకాశం జిల్లా

నోటిఫికేషన్

ఆర్.సి.నెం.ఎ2/118/2021 తేది.08-07-2021

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము సాంఘిక సంక్షేమ (సి.వి.ఆర్.ఓ.ఆర్.) శాఖ ఉత్తర్వులు జి.ఒ.ఆర్.టి.నెం. 181, తేది 02.07.2021 అనుసరించి 2020-21 సంవత్సరానికి ప్రకాశం జిల్లా నందలి షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్ తెగలు కొరకు గ్రూప్-4 సర్వీసులో కేటాయించబడి భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న జునియర్ అసిస్టెంట్, టైపిస్ట్, డ్రైవర్(మహిళ), నాల్గవ తరగతి సర్వీసు నందు ఆఫీసు సబార్డినేటు, అటెండర్, కాపలాదారు, వంట మనిషి, మొదలయిన ఉద్యోగముల నిల్వ ఖాళీల భర్తీ కొరకు విడివిడిగా ధరఖాస్తులు కోరబడుచున్నవి. ధరఖాస్తులు స్వీకరించుటకు ప్రారంభ **తేది. 12.07.2021, ధరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేది. 21.07.2021.**

జిల్లా లోని ఖాళీల వివరములు:

| వ.సంఖ్య | కేడర్ | ఇప్పటి వరకు అందిన బ్యాక్ లాగ్ ఖాళీల వివరములు | | | | మొత్తము ఖాళీలు | విద్యార్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | యస్.సి | | యస్.టి | | | |
| | | జనరల్ | మహిళ | జనరల్ | మహిళ | | |
| గ్రూప్ -4 సర్వీసు | | | | | | | |
| 1. | జూనియర్ అసిస్టెంట్ | 0 | 0 | 1 | 0 | 1 | భారతదేశ ప్రభుత్వముచే గుర్తించబడిన ఏదైనా విశ్వ విద్యాలయమునుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెను మరియు కంప్యూటర్ ఆటోమేషన్ నందు పరిజ్ఞానము ఉండవలెను. |
| 2. | టైపిస్ట్ | 0 | 0 | 1 | 0 | 1 | భారతదేశ ప్రభుత్వముచే గుర్తించబడిన ఏదైనా విశ్వ విద్యాలయమునుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెను మరియు ఇంగ్లీషు మరియు తెలుగు నందు టైపు హయ్యరు ఉత్తీర్ణత |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | అయివుండాలి మరియు కంప్యూటర్ ఆటోమేషన్ నందు పరిజ్ఞానము ఉండవలెను. |
| 3. | డ్రైవర్ | 0 | 24 | 0 | 9 | 33 | చదవడము, వ్రాయడము మరియు 18నెలలు పైబడి రవాణ వాహనము లైసెన్స్ కలిగి వుండాలి |
| నాల్గవ తరగతి సర్వీసు (Class –IV) | | | | | | | |
| 4 | ఆఫీసు సబార్డినేటు | 3 | 3 | 2 | 1 | 9 | 7 వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను మరియు సైకిల్ తొక్కటం వచ్చివుండవలయును. |
| 5 | అటెండర్, | 1 | 1 | 1 | 1 | 4 | 7 వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను మరియు సైకిల్ తొక్కటం వచ్చివుండవలయును. |
| 6 | కాపలాదారు | 1 | 2 | 1 | 2 | 6 | 5 వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను |
| 7 | వంట మనిషి | 3 | 0 | 1 | 1 | 5 | చదవడము మరియు వ్రాయడము, వంట చేయడములో అనుభవము మరియు నైపుణ్యము (AP LGS Rules 1992) కలిగి ఉండాలి. |
| | మొత్తము ఖాళీలు | 8 | 30 | 7 | 14 | 59 | |

<u>అభ్యర్థులు గమనించ వలసిన ముఖ్యమైన సూచనలు:-</u>

| | |
|---|---|
| 1. | ధరఖాస్తు చేసే అభ్యర్ధి కనీస వయస్సు తేది:-30.06.2021 నాటికి 18 సంవత్సరములు నిండి ఉండవలెను, అలాగే గరిష్ట వయసు 47 (42+5) సంవత్సరములు దాటి ఉండరాదు. |
| 2. | కుల ధృవీకరణ పత్రమును సంబంధిత జారీ చేయు అధికారి నుండి పొంది ఉండవలెను. |
| 3. | వెబ్ సైట్ **https://www.swpksm.in** నందు గల సంబంధిత ధరఖాస్తు లోని అన్ని కాలమ్స్ అన్ లైన్ లో పూరించి సంబంధిత ధృవీకరణ పత్రాలు జతపరచి (UP LOAD) చేసి ఆ యొక్క దరఖాస్తు ప్రతిని, ఉపసంచాలకులు, సాంఘీక సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా వారి కార్యాలయానికి అభ్యర్థి నిర్ణీత సమయములో ధరఖాస్తుతో పాటు 1. కుల ధ్రువీకరణ పత్రము 2. విధ్యార్హత ధ్రువీకరణ పత్రములు 3. ఎంప్లాయిమెంట్ కార్డు 4. 4వ తరగతి నుండి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్ 5. స్థిర నివాస ధ్రువీకరణ పత్రములు 6. పాస్ పోర్ట్ సైజు |

| | |
|---|---|
| | 2 ఫోటోలు మొదలగు వాటి ప్రతులను గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి పూర్తి చేసిన **దరఖాస్తును తేది: 23.07.2021 సాయంత్రం 5.00 గంటల లోగా మీ చిరునామా తో కూడిన నాలుగు ఎన్వలేప్ కవర్లు జతచేసి** స్వయంగా, ప్రతినిధి, మరియు పోస్టల్ ద్వారా కాని వచ్చి ధరఖాస్తును సమర్పించగలరు. పోస్టల్ వారి జాప్యముకు ఈ కార్యాలయము బాధ్యత వహించదు. |
| 4. | రిజర్వు చేయబడిన టైపిస్ట్ పోస్టులు మరియు ఇతర పోస్టులు ప్రకటించబడి, గత నియామక ప్రక్రియలో అర్హులైన అభ్యర్ధులు లేని సందర్భములో ప్రస్తుత నోటిఫికేషన్లో అదే విభాగం వారికి పోస్టులు ప్రకటించ బడును, ఈ నియామక ప్రక్రియ లో అర్హులైన అభ్యర్ధులు లేనిచో సదరు ఖాళీలను తదుపరి విభాగముల వారికి పూర్తిగా కాని పాక్షికముగా బదిలీ చేయబడును. |
| 5. | ఒక అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేయదలచినచో ప్రతి పోస్టునకు విడి విడి గా దరఖాస్తు చేయవలెను. |
| 6. | ఏ పోస్ట్ నకైనా ఎంపికైన అభ్యర్థి అట్టి ఉద్యోగమునకు సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించవలసి ఉంటుంది. ఎంపిక ప్రక్రియ రోజే అభ్యర్థి స్వీయ ధృవీకరణ పత్రము కమిటీ వారికి అందచేయాలి. |
| 7. | ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్థి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టులోని తర్వాత అభ్యర్దిని పరిగణలోకి తీసుకోబడుతుంది. |
| 8. | అర్హత లేని మరియు అసంపూర్తి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు చేయబడవు. |
| 9. | <u>గ్రూప్-4 రిక్రూట్మెంట్ విధానం:-</u> 1) జి.ఒ., యం.యస్.నెం.218, తేదీ:31.12.2015 ప్రకారం యస్.సి/యస్.టి బ్యాక్ లాగ్ ఉద్యోగముల భర్తీ ప్రక్రియలో వ్రాత పరీక్షలు మరియు ఇంటర్వ్యూలు రద్దు చేయబడినవి. 2) ఎస్.సి./ఎస్.టి బ్యాక్ లాగ్ నియామక కార్యక్రమములో ప్రస్తుత ఎంపిక అర్హత' నిర్దేశించబడిన విద్యాపరీక్షలలో పొందిన మార్కుల క్రింద మెరిట్ ప్రాతిపదికపై ఎంపిక ఉంటుంది. 3) జి.ఓ.యం.యస్.నెం.133, 135 \| తేది: 12.05.2014 ప్రకారం డిగ్రీలోని మార్కుల మెరిట్ ప్రకారం ఎంపిక చేయబడి మరియు సర్వీసు కమీషన్/డి.యస్.సి,చే నిర్వహించబడు ఆఫీసు ఆటోమేషన్ మరియు కంప్యూటర్ వినియోగముపై పరీక్ష నిర్వహించబడును, ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని మెరిట్ ప్రకారం జూనియర్ అసిస్టెంట్ మరియు టైపిస్ట్ పోస్టులలో నియామకములు జరుగుతాయి. |
| 10. | <u>క్లాస్-IV ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం:-</u> ఆయా పోస్టులకు అర్హతగా పేర్కొన్న అకాడమిక్ విద్యార్హత లో సాధించిన మార్కులును పరిగణనలోకి తీసికొని మాత్రమే నియామకాలు జరుగుతాయి. వంట మనిషి పోస్టునకు డెమో / నైపుణ్య పరీక్ష ఆధారముగా నియమాకాలు జరుగుతాయి. |
| 11. | ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు మార్పులు చేర్పులు లేదా ప్రకటనను పూర్తిగా రద్దు పరచే అధికారము జిల్లా కలెక్టర్ వారికి మాత్రమే కలదు. |

| | |
|---|---|
| 12. | ప్రకాశం జిల్లా కు చెందిన అభ్యర్ధులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. |
| 13. | అభ్యర్ధులు సమర్పించిన సర్టిఫికేట్స్ ఏ కారణం చేతనైన నకిలీ సర్టిఫికేట్స్ అని గుర్తించినచో వారి పై చట్టరీత్యా క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. |
| 14. | పూర్తి సమాచారము కొరకు అవసరమైన చో కార్యాలయపు పని వేళలో 10.30 A.M నుండి 5.00 P.M., లోపల సంప్రదించవచ్చు. |
| 15. | పూర్తి ప్రకటన, నిబంధనలు కుణ్ణంగా చదివి, జత చేయు పత్రాలు, దరఖాస్తుకు ఫారముకి జత చేసి ధరఖాస్తు ఫారమును ప్రకటన వెలువడిన తేది నుండి నిర్ణీత గడువు లోపల, ఉపసంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ, ప్రగతి భవనం, ప్రకాశం జిల్లా, కార్యాలయానికి సమర్పించవలయును. దరఖాస్తు ఫారము, ప్రకటన పూర్తి వివరములు జత చేయు పత్రములు కొరకు వెబ్ సైట్ **https://www.swpksm.in** ను సందర్శిచగలరు. |

సం/-ప్రవీణ్ కుమార్,
జిల్లా కలెక్టర్,
ప్రకాశం జిల్లా.

// అనుమతిన //

08.07.2021
కలెక్టర్ వారి తరుపున,
ప్రకాశం జిల్లా: ఒంగోలు.

08/07/21